

# కబీర్ జ్ఞానదీపికలు

## - గాయత్రి

తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, అధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహింపడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకితం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుసు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

' గాయత్రి '

(గత సంచిక నుంచి కొనసాగింపు)

## LXXX

III. 69. *satta nâm hai sab ten nyârâ*

THE true Name is like none other name!

The distinction of the Conditioned from the Unconditioned is but a word:

The Unconditioned is the seed, the Conditioned is the flower and the fruit.

Knowledge is the branch, and the Name is the root.

Look, and see where the root is: happiness shall be yours when you come to the root.

The root will lead you to the branch, the leaf, the flower, and the fruit:

It is the encounter with the Lord, it is the attainment of bliss, it is the reconciliation of the Conditioned and the Unconditioned

అన్ని నామాలవంటిది కాదు నిజ నామం
పరిమితునికీ, అపరిమితునికీ తేడా ఏకాక్షరమే
అపరిమితుడు విత్తైతే
పరిమితుడు, పూవూ, పండూ
జ్ఞానం కొమ్మ, నామం వేరు
మూలమెక్కడో వెదుకు
మూలానికి చేరితే అనందం నీదే
కొమ్మకీ, రెమ్మకీ, పూవుకీ, పండుకీ
చేరుస్తుంది వేరు
ప్రభువుతో సంగమ మది
ఆనంద సిద్ధి
పరిమితునకు అపరిమితునితో తాదాత్మ్యం

## LXXXI

III. 74. *pratham ek jo âpai âp*

IN the beginning was He alone, sufficient unto Himself: the formless, colourless, and unconditioned Being.

Then was there neither beginning, middle, nor end;

Then were no eyes, no darkness, no light;

Then were no ground, air, nor sky; no fire, water, nor earth; no rivers like the Ganges and the Jumna, no seas, oceans, and waves.

Then was neither vice nor virtue; scriptures there were not, as the Vedas and Puranas, nor as the Koran.

Kabîr ponders in his mind and says, "Then was there no activity: the Supreme Being remained merged in the unknown depths of His own self." {p. 128}

The Guru neither eats nor drinks, neither lives nor dies:

Neither has He form, line, colour, nor vesture.

He who has neither caste nor clan nor anything else--how may I describe His glory?

He has neither form nor formlessness,

He has no name,

He has neither colour nor colourlessness,

He has no dwelling-place.

ఆదిలో అతనొక్కడే
తనకు తానే తృప్తంగా
నిరాకార, నిరామయ, నిర్గుణ పరబ్రహ్మం
ఆదిమధ్యాంత రహితుడు
కాంతీ లేదు, చీకటీ లేదు, చూచే కనులూ లేవు
పృథ్వాపస్తేజో ఆకాశాలు లేవు
గంగా యమునా నదులూలేవు,
సంద్రాలు, మహాసాగరాలూ, తరంగాలూ లేవు
పుణ్యమూ, పాపమూ లేదు
శాస్త్రాలు, వేదాలు, పురాణాలూ లేవు
ఖొరానూ లేదు
కబీరు మనోవిచారణలో
"పరమాత్మ తనలో తను రమిస్తున్నాడు
కార్యాలేవీ లేవు"
గురువుకు
నైవేద్యాలు లేవు, పానీయాలూ లేవు
జీవమూ లేదు మరణమూ లేదు
రూపూ లేదు, రంగూలేదు, శాఖా లేదు, ఉడుపూ లేదు
కులమూ లేదు, మతమూ లేదు
ఏమని వర్ణింపనాతని కీర్తి
సగుణమూ కాదు, నిర్గుణమూ కాదు
నామమూ లేదు, వర్ణమూ కాదు, వర్ణరహితమూ కాదు
నివాసమూ లేదు

## LXXXII

III. 76. *kahain Kabîr vicâr ke*

KABÎR ponders and says: "He who has neither caste nor country, who is formless and without quality, fills all space."

The Creator brought into being the Game of Joy: and from the word Om the Creation sprang. {p. 129}

The earth is His joy; His joy is the sky;

His joy is the flashing of the sun and the moon;

His joy is the beginning, the middle, and the end;

His joy is eyes, darkness, and light.

Oceans and waves are His joy: His joy the Sarasvati, the Jumna, and the Ganges.

The Guru is One: and life and death., union and separation, are all His plays of joy!

His play the land and water, the whole universe!

His play the earth and the sky!

In play is the Creation spread out, in play it is established. The whole world, says Kabîr, rests in His play, yet still the Player remains unknown.

కబీరు విచారణతో అంటాడు
"కులమూ, దేశమూ లేనివాడు
నిరాకారుదు, నిర్గుణుడూ
విశ్వమంతా నిండియున్నాడు"
సృష్టికర్త ఆనందక్రీడా ప్రాభవం
ఓంకారం నుండి సృష్టి ఉద్భవం
భువి 'అతని' ఆనందం, దివి 'అతని' ఆహ్లాదం
రవి చంద్ర కాంతుల దోబూచు 'లతని' ఉత్సాహం
ఆదిమధ్యాంతా'లతని' వినోదం
కనులు, చీకటి, వెలుతురు 'అతని' ఉల్లాసం
సాగరాలు, తరంగాలు 'అతని' సంతోషం
గంగ, యమున, సరస్వతు'లతని' ఆనందం
గరువొక్కడే
జీవన్మరణాలు, యోగం, ముక్తీ, 'అతని' సయ్యాటలే
పృథ్వి, జలం, విశ్వం యావత్తూ 'అతని' క్రీడ
భూమ్యాకాశాలు 'అతని' ఆట
ఆటలో సృష్టి విస్తరించింది, స్థిరమైంది
కబీరు అంటాడు
"ప్రపంచం యావత్తూ 'అతని' క్రీడాంగణం – క్రీడాకారుడే తెలియకున్నాడు"

## LXXXIII

III. 84. *jhî jhî jantar bâjai*

THE harp gives forth murmurous music; and the dance goes on without hands and feet.

It is played without fingers, it is heard without ears: for He is the ear, and He is the listener.

The gate is locked, but within there is fragrance: and there the meeting is seen of none.

The wise shall understand it.

శ్రావ్య సంగీత మందిస్తోంది వీణ

హస్తాలు పాదాలు లేకుండా నృత్యం సాగుతోంది

వ్రేలి మీటలు లేకుండా సంగీతం ధ్వనిస్తోంది

చెవులు లేకున్నా విన్పిస్తోంది

‘అతడే’ శ్రవణం, ‘అతడే’ శ్రోత

తలుపులు మూసే ఉన్నా, లోపల సుగంధం

ఎవ్వరూలేని సమావేశం

విజ్ఞులకే అవగతం

## LXXXIV

III. 89. *mor phakîrwâ mângi jây*

THE Beggar goes a-begging, but
I could not even catch sight of Him:
And what shall I beg of the Beggar He gives without my asking.
Kabîr says: "I am His own: now let that befall which may befall!"

భిక్షకుడు యాచిస్తున్నాడు

కనుచూపు మేరలో 'అతన్ని' దర్శించలేదు

అయినా యాచకుణ్ణుంచి నేనాశించేదేమి?

నే నడక్కుండానే ఇచ్చా'డతను'

కబీరు అంటాడు

"నేనతని స్వంతం

ఆ సంభవం సంభవించనీ"

(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS